# మినీకథలు




ట్రింగ్-ట్రింగ్....ట్రింగ్-ట్రింగ్.... ట్రింగ్

"హలో మూర్తి స్పీకింగ్."

"హలో."

"హలో, మూ...."

"హలో! హైద్రాబాదునుంచి కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఎన్ని గంటలకు వస్తుంది? ఏమన్నా లేటుందా?"

"కృష్ణా ఎక్స్‌ప్రెస్ హైదరాబాదునుంచి రాదనుకుంటానండి."

"అదేంటి? కేన్సిల్ అయిందా? లేకపోతే ఏమన్నా ఏక్సిడెంటా?"

"అవ్వేమీ కాదండి."

"మరెందుకు రాదు?"

"అది హైద్రాబాదు నుంచి కాదు. సికింద్రాబాదు నుంచండి వచ్చేది"

"ఎవరయ్యా నువ్వు? జోకు లెయ్యడానికి కూర్చున్నావా అక్కడ లేకపోతే రైళ్ళు ఎప్పుడొస్తాయో చెప్పడానికి కూర్చున్నావా?"

"ఎందుకూర్చున్నానో చెప్పుకోండి చూద్దాం?"

"వాట్ నాన్సెన్స్ యూ ఆర్ టాకింగ్? ఒళ్ళేమన్నా తిమ్మిరి తిమ్మిరిగా వుందా? ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా?"

"అసలు మీరెవరితో మాట్లాడుతున్నారో తెలుసా? ఇది రైల్వే ఎంక్వయిరీ కాదు. లారీ ఆఫీసు— అవతలివైపునుంచి అసలు ఎవరు మాట్లాడుతున్నారో, ఏం మాట్లాడుతున్నారో, అది రైట్ నెంబరా, రాంగ్ నెంబరా అని కూడా కనుక్కోకుండానే. విని పించుకోకుండానే, ఆ రైలు ఎన్నిగంటలకు వస్తుంది, ఈ రైలు ఎన్నిగంటలకు వస్తుంది' ఎంత లేటుంది అంటూ సుత్తి కార్యక్రమాలు దంచే మీవంటి వాళ్ళని...."

"క్లిక్"

"అసలేం చెయ్యాలో తెలియడం లేదు. ఛస్తున్నాం ఈ వెధవ ఫోన్లతో! రోజుకి వంద ఫోనులు. ప్రాణాలు తీసేస్తున్నారు. మా ఖర్మకాలి ఆ రైల్వే నంబరూ, మా నంబరూ....

(అవతలాయన పెట్టేసి చాలా సేపయింది. అయినా ఈయన.... ఇదే కడుపు మంట.... అంటే-)

—విశ్వనాథ పావనిశాస్త్రి

"ఓ దగ్గిర మూడేళ్ళు పనిచేసినట్టు ఓ సర్టిఫికేట్ ఇస్తే ఎంప్లాయిమెంట్ ఎక్చేంజిలో రిజిస్టర్ చేయించుకుంటాడు. నెలరోజులలో ఉక్కు ఫాక్టరీలో ఏవో ఉద్యోగాలకి పిలుస్తారట" అన్నాడు కరటక రావు.

"సర్టిఫికెట్‌కేంగాని, ఎంప్లాయిమెంట్ కాల్‌లెటర్‌కి సీనియారిటీ అక్కర్లేదా!" అన్నాడు ఆశ్చర్యంగా ప్రేమా ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ అమాయికరావు.

"ఆ తిప్పలేవో మేం పడతాం....ఓ సర్టిఫికేట్ ఒకటి రాసి పడేద్దూ. మా వాడి పేరు శఠకోపం. వయస్సు ఇరవై రెండు. 1979లో థెర్డ్ క్లాసు కంపార్ట్‌మెంటల్‌గా పాస్ అయ్యాడు. మనిషి మనవాడే."

"నీలాంటి బిజీమనిషి నా దగ్గిరికి రావడమే ఓ విశేషం. ఆ అబ్బాయి వివరాలు ఓ చిన్న స్లిప్‌మీద రాసి ఇయ్యి. టైప్ చేయించి సంతకం చేసి ఇస్తా."

"థాంక్స్."

ఇంటర్ కామ్‌లో స్టెనోకి విషయం డిక్టేట్ చేసి, 'గత మూడు సంవత్సరాల నుండి ఆ రోజు వరకూ ప్రేమా ఇండస్ట్రీస్‌లో వర్కర్‌గా పనిచేసినట్టు, కాండక్టు, కారెక్టర్ చాలా మంచిదని, నిజాయితీ పరుడనీ, భవిష్యత్‌లో మంచి జరగాలని కోరుతూ,' ఓ సర్టిఫికెట్ ఇచ్చాడు ప్రేమా ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్.

"థాంక్స్ సర్.... మళ్ళీ కలుస్తాం."

ప్రశమపడి సర్టిఫికేట్ ఇప్పించినందుకు ఓ వందరూపాయిలు ఫీజ్ తీసుకొని మరో పనిమీద అర్జంట్‌గా వెళ్ళిపోయాడు కరటక రావు.




"వట్సాల్ రైట్"

"ఓ.కె. బై"

"బై"

బైటకి వచ్చాక శఠకోపం నుంచి తను

ఓ వారం తర్వాత ఈ క్రింది లాయర్ నోటీస్ ప్రేమా ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ అందుకున్నాడు.

"నా క్లయింట్ శఠకోపం మీ ప్రేమా